ప్రజాశక్తి

సోమవారం 3 ఏప్రిల్ 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



పిడుగుల బీభత్సం

- పెదమద్దాలిలో రెండు పశువులు దుర్మరణం
- ఇయర్ ఫోన్స్ పేలి వ్యక్తికి గాయాలు
- పలుచోట్ల వరిగడ్డివాముల దగ్ధం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్, జి.కొండూరు, మైలవరం, తిరువూరు మండలాలు, కృష్ణాజిల్లాలోని గన్నవరం, బాపులపాడు మండలాల్లో మామిడితోటల్లో ఈదురుగాలులు కొద్దిమేర మామిడికాయలు నేలవాలాయి. విజయవాడ రూరల్ మండలంలో ఏపుగా పెరిగిన జొన్న పంట నేలవాలింది. కంచికచర్ల మండలంలోని పలు గ్రామాల్లో మునగతోట్లలో చెట్లు విరిగిపడిపోయాయి. కంచికచర్లలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు, నందివాడ, బాపులపాడు మండలాల్లో పిడుగులు పడి మూడుచోట్ల వరికుప్పలు దగ్ధమయ్యాయి. బాపులపాడు మండలంలోని దంటగుంట్ల, కాకులపాడులో ధాన్యం రాశులు నీటమునిగాయి.


ఈదురుగాలులు, అకాల వర్షం, పిడుగులు కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో భీభత్సం సృష్టించాయి. పిడుగుపాటుకు పామర్రు మండలం పెదమద్దాలి శివారు కొత్తపెదమద్దాలి గ్రామానికి చెందిన సందోలు స్వర్ణ తన రెండు చూడి పశువులను పొలాల్లో మేతకు తోలుకెళ్లారు. పిడుగు పడటంతో రెండు పశువులు మృతిచెందాయి. మెరుపులు



పిడుగులతో ఏర్పడిన విద్యుత్ తరంగాలకు సెల్ ఇయర్‌ఫోన్లు పేలిపోయి (మిగతా 6లో)

ఢిల్లీకి నేతల పయనం

... వార్త 8లో



రంజాన్ వేళలు	
వారం	వేళలు
సోమవారం ఇఫ్తార్	6.38
మంగళవారం సహరి	4.51



ఉత్సాహంగా అహింసా రన్

- పాల్గొన్న రెండు వేల మంది క్రీడాకారులు
- రన్‌ను ప్రారంభించిన పీటీ ఉష

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్


జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీతో) ఆదివారం విజయవాడలో నిర్వహించిన జీటో అహింసా రన్‌లో వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం వద్ద భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. 3, 5, 10 కిలోమీటర్ల వారీగా మూడు కేటగిరీల్లో నిర్వహించిన ఈ రన్‌లో రెండు వేల మందికి పైగా పాల్గొన్నారు. పది కిలోమీటర్ల రన్‌లో పాల్గొనే వారు బెంజిసర్కిల్‌కు వెళ్లి యు-టర్న్ తీసుకొని ఎంజి రోడ్, పోలీస్ కంట్రోల్ రూమ్ ఫ్లైఓవర్ మీదుగా వినాయక దేవాలయానికి వెళ్లి తిరిగి స్టేడియంకు చేరుకున్నారు. ఐదు కిలోమీటర్ల పరుగు బెంజిసర్కిల్‌కు వెళ్లి యూ టర్న్ తీసుకొని ఎంజీ రోడ్డు మీదుగా కళ్యాణ్ జ్యువెలర్ వరకు తిరిగి స్టేడియంకు చేరుకున్నారు. మూడు కిలోమీటర్ల రన్ స్టేడియం నుండి బయలుదేరి బెంజ్ సర్కిల్‌కు వెళ్లి అక్కడ నుంచి స్టేడియంకు తిరిగి వచ్చారు. ఒక్కో విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతులు, పతకాలను పీటీ ఉషతో పాటు ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని అందజేశారు. ఈ సందర్భంగా పి.టి.ఉష మాట్లాడుతూ విజయవాడ క్రీడాకారులు జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పలువురు పతకాలు సాధించారని అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా పెద్ద సంఖ్యలో ప్రజలు అహింసా రన్‌లో పాల్గొనడం గొప్ప విషమన్నారు. పరుగు, నడక అలవాటు ఆరోగ్యానికి మంచిదని, ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సూచనలను పాటించాలని అన్నారు. ప్రపంచ శాంతి, అహింసా ధ్యేయంగా జిటో నిర్వహిస్తున్న రన్‌ను మంత్రి విడదల రజని అభినందించారు. శాంతి, అహింస కోసమే కాకుండా మెరుగైన ఆరోగ్య దక్పథం కోసం ప్రజలు క్రీడలు, ఆటల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, సిపి కాంతిరాణా టాటా, డీసీపీ విశాల్ గున్ని, జిటో ఫౌండర్ చైర్మన్ రమేష్ జైన్, విజయవాడ చాప్టర్ చైర్మన్ అశోక్ గోలేచా, చీఫ్ సెక్రటరీ మనీష్ దోషి, లేడీస్ వింగ్ చైర్‌పర్సన్ త్రాప్తి జైన్, చీఫ్ సెక్రటరీ సంగీతా నన్‌వత్, ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆకుల హైమ, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, డాక్టర్ జి.సమరం, డాక్టర్ ఎంసీ దాస్ తదితరులు పాల్గొన్నారు.

'పది'కి సర్వం సిద్ధం

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో పెద్దఎత్తున ఏర్పాట్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ అర్బన్

కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లాలో సోమవారం నుంచి నుండి జరగనున్న పదో తరగతి పరీక్షల్లో ఆయా జిల్లాల అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈనెల 3 నుంచి 18వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్షలు జరుగనున్నాయి. ఇందుకోసం జిల్లా విద్యాశాఖాధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ ఏడాది కృష్ణాజిల్లాలో మొత్తం 22,436 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 19,935, ప్రయివేట్ విద్యార్థులు 2,501 మంది ఉన్నారు. వీరిలో బాలురు 12,048 మంది, 10,388 మంది బాలికలు ఉన్నారు. 143 పరీక్షా కేంద్రాలను ఏ బి సి, మూడు కేటగిరీల విభజించారు.వాటిలో ఏ-కేటగిరి 65, బీ కేటగిరి 25 కేంద్రాలు కాగా, సీ-కేటగిరి 53 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. ముఖ్యంగా సీ-కేటగిరి పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించనున్నారు. వీటి కోసం ప్రత్యేకంగా 34 మందిని సీ కేటగిరి కస్టోడియన్స్ ని నియమించారు.అలాగే 143 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లను, 143 మంది శాఖాపరమైన అధికారులను నియమించారు.అదేవిధంగా కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పంపిణీ కోసం 10 రూట్లు ఏర్పాటు చేసి 10 మంది రూట్ అధికారులను, మరో 10 మంది అదనపు రూట్ అధికారులను నియమించారు. 29 పోలీస్ స్టేషన్లను స్టోరేట్ పాయింట్లుగా విద్యాశాఖాధికారులు గుర్తించారు.ఎలాంటి



అవకతవకలుగాని, మాల్ ప్రాక్టీస్ గాని జరగకుండా పరీక్షల నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ -పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా విద్యాశాఖ, రెవెన్యూ, పోలీసుశాఖల అధికారులతో జిల్లాలో 5 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిషేదాజ్ఞలు అమలు చేస్తున్నారు . పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు తప్పనిసరిగా మూసి వుంచేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలక్టర్ ఆదేశాలతో విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకుగాను అవసరమైన సంఖ్యలో ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఆర్టీసీ బస్ లో హాల్ టికెట్ చూపితే ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చు.అలాగే వేసవి కాలం దష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్డులకు అసౌకర్యం కలగకుండా ప్రతి రూమ్ వద్ద తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కోసం మెడికల్ సిబ్బందితో క్యాంప్ లు ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అన్ని కేంద్రాల వద్ద సెల్ ఫోన్ ఫ్రీ జోన్స్ విధానం అమలు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, విధుల్లో ఉన్న సిబ్బంది, ఉపాధ్యాయులకు మొబైల్స్‌కు అనుమతులు నిరాకరించారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో 54 పరీక్షా కేంద్రాలు

పరీక్షకు హాజరుకానున్న 30,134 మంది విద్యార్థులు

పదో తరగతి పరీక్షలకు ఎన్‌టిఆర్ జిల్లాలో 154 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. జిల్లా వ్యాప్తంగా 30,134 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షలకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పరీక్షా కేంద్రాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే సిఎస్, డిఎస్‌లకు విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీచేశారు.. 30,134 మంది విద్యార్థుల్లో 15,530 మంది బాలురు,14,604 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులలో 27,329 మంది రెగ్యులర్ విద్యార్థులు, 2,805 మంది ప్రైవేటు విద్యార్థులు (మిగతా 6లో)

విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దు


కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి తాహేరా సుల్తానా



పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. దీని కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. పరీక్ష కేంద్రానికి అర్థ గంట ముందు గా చేరుకోవాలని సూచించాం. పరీక్షల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించేందుకు డీఈవో కార్యాలయంలో వైర్ లెస్ సెట్స్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశాం. ఎవరైనా విద్యార్డులు నిర్వహణలో ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే డీఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం పోన్ నెంబర్లు ,9848530928, 9848232601, 9966753718 లకు తెలియజేయొచ్చు. అలాగే విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరుతున్నాం.

వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ


జగ్గయ్యపేటలో...


విజయవాడలో...

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : .వైయస్సార్ ఆసరా పథకంతో అక్కాచెల్లెళ్లకు ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం పట్టణంలోని ఉక్కు కళా వేదిక నందు వైయస్సార్ ఆసరా మూడో విడత నగదు చెక్కును సామినేని ఉదయభాను, ఆయన సతీమణి సామినేని విమలభాను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా 47 కోట్ల 97 లక్షల రూపాయలు వైయస్సార్ ఆసరా ద్వారా లబ్ధి చేకూరితే అందులో జగ్గయ్యపేట పట్టణంలో ఉన్న 7,317 పొదుపు సంఘాల అక్కచెల్లెళ్లకు 6 కోట్ల 14 లక్షల రూపాయలు వారికి లబ్ధి చేకూరిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ :** మహిళా సాధికారతలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కొత్త రాజరాజేశ్వరిపేటలో ఆదివారం జరిగిన వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇసరపు దేవితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 57 డివిజన్ కు సంబంధించి మూడవ విడత ఆసరా ద్వారా 123 గ్రూపులలోని 1,209 మంది అక్కచెల్లెమ్మల ఖాతాలలో రూ. 97 లక్షల 5 వేల 902 రూపాయల నిధుల చెక్కును అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా వైఎస్సార్ ఆసరా పథకానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సజనా, సీడీఓ జగదీశ్వరి, నాయకులు ఇసరపు రాజా రమేష్, భోగాది మురళి, చెన్నకేశవరెడ్డి, చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న పిటి ఉష


పిటి ఉషకు స్వాగతం పలుకుతున్న ఆలయ ఇఓ భ్రమరాంబ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి కుటుంబ సభ్యులతో ఐఓఏ ప్రెసిడెంట్ పి.టి ఉష (పద్మశ్రీ మరియు అర్జున అవార్డు గ్రహీత) ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, దర్శనా నంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న జయేంద్రపురి మహాస్వామీజీ

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను శ్రీ కైలాస ఆశ్రమ మహాసంస్థానం (రాజరాజేశ్వరీనగర్, బెంగళూరు) పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ జయేంద్రపురి మహాస్వామిజీ వారు ఆదివారం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఈ సంరద్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామిజి వారు శ్రీ అమ్మవారిని దర్శనం చేసుకొని, పూజలు నిర్వహించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం ఆలయ వేద పండితులు, అర్చకుల వారు స్వామీజీ వారికి వేదస్వస్తి పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామీజీ వారికి శ్రీ అమ్మవారి వస్త్ర ప్రసాదం సమర్పించగా, స్వామీజీ వారు అందరికీ ఆశీస్సులు అందజేశారు.

అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన భక్త జనం

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రికి ఆదివారం సందర్భంగా శ్రీ అమ్మవారి దర్శనార్థం అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీ దష్ట్యా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లును ఆలయ ఇఓ భ్రమరాంబ పర్యవేక్షించారు. అనంతరం ప్రసాదం తయారీ విభాగం పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. శుక్ర, ఆదివారములు మరియు పర్వదినములలో భక్తుల రద్దీ దష్ట్యా కార్యాలయ సిబ్బందికి రద్దీని క్రమబద్దీకరించుటకు గాను ప్రత్యేక విధులు కేటాయించారు.



మెగా డిఎస్సీ తక్షణమే విడుదల చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మెగా డియస్సీని తక్షణమే విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న అన్నారు. కృష్ణాజిల్లా పోరంకిలె ఆదివారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా రామన్న మాట్లాడుతూ దాదాపు పది లక్షల మంది డిఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. 2019 నుండి ఇప్పటిదాకా ఈనాలుగు సంవత్సర కాలంలో టీచర్ల భర్తీకై డిఎస్సీ ప్రకటన రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ఇచ్చి టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. డివైఎఫ్ఐ కృష్ణాజిల్లా కన్వీనర్ బాజీ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు పరమావధిగా పరిపాలన చేస్తున్నారన్నారు. ప్రభుత్వ శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేసే దిశగా నోటిఫికేషన్లు విడుదల చేసే దిశగా ఎక్కడా ఆలోచన చేయడం లేదని ఆరోపించారు. యువతకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈసమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకురలు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సంజిత్, కృష్ణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



'చలో ఢిల్లీ' వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : ఈనెల 5, 6 తతేదీలలో జరుగనున్న చలోడిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బెంజిసర్కిల్ సమీపంలోని గురునానక్ నగర్‌లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈసందర్భంగా కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు అప్పారావు, పిల్లి నరసింహారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల అండగా ఆసరాగా ఉన్నటువంటి సంక్షేమ బోర్డు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, నిర్మాణ మెటీరియల్ ధరలు తగ్గించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఈస్ట్ సిటీ అధ్యక్షులు వి.బి.రాజు, మల్లేశ్వరరావు, దుర్గారావు, రాంబాబు, రామకృష్ణ, సీతమ్మ నాయుడు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి అనురాధకు సన్మానం



ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : ఎమ్మెల్సీ ఎలక్షన్లో విజయం సాధించిన సందర్భంగా నిడమానూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ దుర్గమ్మ వారి గుడి వద్ద పంచుమర్తి అనురాధ ఆదివారం మొక్కు తీర్చుకున్నారు. గ్రామ సభ్యుల సమక్షంలో ఆమె ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బండి వెంకటరావు ,బొప్పన హరికష్ణ, గూడవల్లి నరసయ్య, బచ్చుల బోస్,గంపా శ్రీనివాస్ యాదవ్, గుజ్జర్లపూడి బాబురావు, పట్టపు చంటి, అద్దేపల్లి సాంబు, నబి గాని కొండ, కానూరు యుగంధర్, అడుసుమిల్లి నవీన్, పరుచూరి నరేష్, ఐనంపూడి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం : కైలే

ప్రజాశక్తి-పెదపారుపూడి : ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించటమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృషిచేస్తున్నారని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. పెదపారుపూడి మండలం ఈదులమద్దాలి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుహన్ సురేష్ గ్రామ సర్పంచ్ స్వామి వంగర హిమబిందు విష్ణు కుమారి ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి తాసిల్దార్ వి నాగభూషణం యు పి ఆర్ డి నాగిరెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటరీలు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

200 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : గుండె జబ్బులపై అవగాహన కలిగి, వైద్యుల సూచనలు, సలహాలు పాటించి గుండె జబ్బులకు బలికాకుండా ఉండొచ్చునని సెంటిని ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె వ్యాధుల నిపుణులు కాగిత కృష్ణచంద్ అన్నారు. రోటరీక్లబ్, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం 202 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామకృష్ణ రిక్రియేషన్ ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ గవర్నర్ నూకల సాంబశివరావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గుండె సంబందిత వ్యాధులు, కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డెమో ద్వారా కష్ణచంద్ అవగాహన కల్పించారు, 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. నరాలు, వెన్నుముక వ్యాధుల నిపుణులు డి.ఇందిర, షుగర్ వైద్యనిపుణులు కె.హరీశ్, మూత్రపిండాల వ్యాధుల నిపుణలు యు.స్పందన, రోటరీ నేత్రవైద్యశాల వైద్యులు పాల్గొని వైద్యప రీక్షలు నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ మెడికల్ డైరెక్టర్ ఎస్.తిరుమలరావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు అనీస్, సభ్యులు ఎస్.వి.కృష్ణారావు, జె.శ్యామలాదేవి, గోకా శ్రీనివాసరావు, శివాలయం చైర్మన్ కుటుంబరాజు, బాలా ప్రసాద్ తదితరులు పాల్గొని సేవలందించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలుఏజీఅంర్ ఎస్ఓఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కుమారి ఆధ్వర్యంలో ఎన్ఎ స్ఎస్ వలంటీర్లు సేవలందించారు. వలంటీర్ల సేవలను పలువురు ప్రశంశించారు.

రైతులకు ధాన్యం బిల్లులు చెల్లించాలి : రావి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మూడు నెలల క్రితం ధాన్యం విక్రయించిన రైతులకు కూడా నేటి వరకూ డబ్బులు చెల్లించకపోవటం బాధాకరమని టిడిపి గుడివాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన హామీలు ఏ మాత్రం అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఏడుకొండలు, మదిరి పార్థసారథి, నాగేశ్వరరావు, ఎం. వెంకటేశ్వరరావు, కైలా కుటుంబరావు, పాగోలు భగవాన్ నారాయణ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మాజీ మంత్రి ఎంకే బేగ్ కుమారుడు, విజయవాడ పశ్చిమ టిడిపి ముస్లిం నాయకులు ఎం.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విద్యాధరపురం గుప్తా సెంటర్లోని ఈద్గా గ్రౌండ్స్‌లో వేలాది మంది ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో రు.140 కోట్లతో హజ్ హౌస్ నిర్మాణం చేపడతామని ప్రకటించారు. ముస్లింల సంక్షేమం కోసం కషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ ఇఫ్తార్ విందులో మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ ,ముస్లిం మత పెద్దలు, గురువులు, అలాగే తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, నియోజకవర్గ డివిజన్‌ల అధ్యక్ష కార్యదర్శులు, ప్రస్తుత, మాజీ కార్పొరేటర్లు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీ వారు, ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కెమికల్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విసన్నపేట : విస్సన్నపేట మండలం తెల్ల దేవరపల్లి ఎన్ఎస్పి సాగర్ జలాల కాలవనందు కెమికల్ ను తీసుకొచ్చి కాలవలో వదలడం వలన దాని ప్రభావంతో చుట్టుపక్కల భూములు, చెరువుల్లో చేపలు చనిపోతున్నాయని విస్సన్నపేట సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు అన్నారు. కెమికల్స్ వేయడం వల్ల భూమిలో ఉన్న సారం పూర్తిగా నాశనం అవుతుందని, దీనిపై వెంటనే పూర్తి దర్యాప్తు చేసి జరుగుతున్న నష్టాన్ని కంపెనీపై బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

శేషగిరిరావుకు సత్కారం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న కుటుంబ సంక్షేమ పథకాలను ప్రజలలోకి విరివిగా తీసుకువెళ్లేందుకు కషి చేస్తున్న ఉంగుటూరు ఎంపీడీవో శేషగిరిరావును ముక్కపాడు గ్రామ ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఆ సంక్షేమ ఫలాలు అందించే విధంగా అమలు చేస్తున్న పాటుపడుతున్న ఉంగుటూరు మండల పరిషత్ అభివద్ధి అధికారి సేవలను గుర్తించినట్లు ముక్కపాడు గ్రామ సచివాలయ కన్వీనర్లు సీతారామరాజు చెప్పారు. వైఎస్ఆర్ మహిళ నేత మన్నె సునీత

పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రాధాన్యత : మంత్రి



చెక్కు అందజేస్తున్న మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో జడ్పీ పాఠశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలతో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆదివారం సమావేశం నిర్వహించి వైయస్సార్ ఆసరా పథకం మూడో విడత నమూనా చెక్కులు అందజేశారు. మల్లవోలు, పోలవరం, ఐదుగుళ్లపల్లి, రామన్నపేట గ్రామాలకు చెందిన మహిళలు హాజరు కాగా ఈ నాలుగు గ్రామాలకు సంబంధించి 271 గ్రూపులకు చెందిన 2800 మంది సభ్యులకు 3.69 కోట్లు, కాగా గూడూరు మండలం పరిధిలో 1026 గ్రూపులకు చెందిన 10,326 మంది సభ్యులకు 11.30 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ వైయస్సార్ చేయూత కింద ఏడాదికి రు. 18,750, రేషన్ డోర్ డెలివరీ,30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు మన జగనన్న ఇస్తున్నారని, నాడు నేడు పథకం కింద పాఠశాలలు అద్భుతంగా తయారు చేశారన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్య ప్రవేశపెట్టి పౌష్టికాహారంతో కూడిన జగనన్న గోరుముద్ద పథకం అమలు చేస్తున్నారు. గ్రామ గ్రామాన హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి 14 రకాలైన వైద్య పరీక్షలు 67 రకాల మందులు అందుబాటులో ఉంచారన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనకు ఫోన్ (98480 47522) ద్వారా తెలియజేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు మంత్రి సందర్శించి బిపి చెక్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జోగి రాజీవ్, గూడూరు మండల ఎంపీపీ సంఘ మధుసూదన్ రావు జడ్పిటిసి సురేష్ రంగబాబు, మండల పార్టీ అధ్యక్షులు గోరిపర్తి రవికుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.



పేర్లు నమోదు చేసుకుంటున్న నిర్వాహకులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- కోడూరు : లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి 20 సంవత్సరములు పూర్తిచేసుకున్న సందర్భంగా 3వ ఉచిత కంటి నరాలు (రెటీనా) వైద్య శిబిరం ఆదివారం కోడూరులోని శ్రీ దానశక్తి ఆర్యవైశ్య ప్రార్ధన మందిరం వద్ద నిర్వహించారు. ప్రఖ్యాత మధురై అరవింద కంటి ఆసుపత్రి, బెంగుళూరు మింటో ఆసుపత్రి నందు విశేష ప్రావీణ్యం గడించిన గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ గొరిపర్తి (నాగమణి రెటీనా ఇన్స్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ మచిలీపట్నం) వారిచే ఈ కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులకు ప్రత్యేక చికిత్స, ఉచిత ఆపరేషన్లు కంటి శుక్లమును పరీక్షించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు కూడా లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థ ఉచితంగా అందజేస్తుందని నిర్వాహకులు తెలిపారు. మొత్తం 215 మంది హాజరయ్యారని సంస్థ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బండే జయ కిషోర్, బడే నాని , దామెర్ల పవన్, మెండు రవి, రామకష్ణ, బాదర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు ఎస్సై వి.రాజేంద్ర ప్రసాద్ కోడిపందేలు నిర్వహిస్తున్న శిబిరంపై ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని ఉల్లిపాలెం వారధి వద్ద కోడిపందేలు ఆడుతున్న వారిని చాకచక్యంగా తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ దాడుల్లో 15 ద్విచక్ర వాహనాలు, రెండు కోళ్ళు, 9 మంది పందేపు రాయుళ్లు ,3400 నగదును స్వాధీనపరుచుకున్నారు. పట్టుకున్న వారందరినీ స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.

జాబ్ కేలండర్ ప్రకటించాలి : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని నిరుద్యోగ యువత ఓట్లు దండుకుని ఇప్పుడు అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు అయిందని ఇప్పటివరకు జాబ్ కాలెండర్ ఎందుకు ప్రకటించలేదని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఎటు చూసినా నిరుద్యోగ యువత ఆర్తనాదాలే వినపడుతున్నయన్నారు. 2019 ఎన్నికల ముందు 2 . 30 లక్షల ఉద్యోగాలను, ప్రతి ఈటా జనవరి 1 న జాబ్ కేలెండర్ విడదల చేస్తానని ప్రగల్భాలు పలికి ఇప్పుడు చేతకాక పరదాలు అడ్డుపెట్టుకుని తిరుగుతున్నాడని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించడం చేతకాని జగన్మోహన్ రెడ్డి కనీసం నూతన పరిశ్రమలనైనా తెచ్చి వాటి ద్వారా ప్రైవేట్ ఉద్యోగాలనైన ఇస్తాడనుకున్న యువతకు కొత్త పరిశ్రమల తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను తన అధికారబలంతో పక్క రాష్ట్రాలకు తరిమివేసి యువత భవితను ప్రశ్నార్ధకంగా మార్చాడన్నారు. అన్ని విధాలుగా నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోకి అక్రమంగా గంజాయి డ్రగ్స్ మద్యం వంటి వాటిని తీసుకువచ్చి రాష్ట్రంలోని యువత జీవితాలపై దెబ్బ కొట్టాడ న్నారు. నాటి టిడిపి ప్రభుత్వం అమరావతి నిర్మాణం ద్వారా 15 లక్షల ఉద్యోగాలు కల్పన స్వీకారం చుడితే నేడు జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అనే మూడు ముక్కలాట ద్వారా వాటి నిర్వీర్యం చేసి యువత ఉపాధికి గండి కొట్టారన్నారు. ఇప్పటికైనా జగన్ యువతను మోసం చేయడం మానేసి వెంటనే ఉద్యోగాల భర్తీ కొరకు జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎంవి బాబా ప్రసాద్, పార్టీ నాయకులు గోపీచంద్, ఇలియాస్ పాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకష్ణ ఆదివారం ఈవన మణిబాబు ఆధ్వర్యంలో రెండవ డివిజన్లో పర్యటించి ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ డివిజన్లో పలుచోట్ల కల్వర్టులు దెబ్బతిన్నాయని, డివిజన్లో శానిటేషన్ అసంపూర్తిగా ఉందని, డ్రైనేజీ వ్యవస్థ లేక పలుచోట్ల మురుగునీరు నిల్వ ఉండి దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, వీధి దీపాలు కొన్నిచోట్ల పనిచేయడం లేదని డివిజన్ ప్రజలు తమ దష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిని ప్రయాణికులకు వాహనదారులకు అసౌకర్యంగా ఉందని, అధికారులు వెంటనే స్పందించాలని బండి రామకష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ ,జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవల చౌదరి, డివిజన్ ఇంచార్జిలు కర్రీ మహేష్ పినిశెట్టి వేణు, వడ్డీ చిరంజీవి, కొండ మేస్త్రి, సాయనశివ, తోట భాస్కర్ పాల్గొన్నారు.

సీతారామయ్య భవన నిర్మాణంపై వివక్ష తగదు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఎంపీ బాలశౌరి చొరవతో స్వాతంత్ర సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి యూనియన్ బ్యాంక్ 40 కోట్ల రూపాయల పైబడి నిధులతో నిర్మిస్తామంటే, పాలకులు అడ్డు పడడం ఆశ్చర్యంగా ఉందని కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకట్రావు అన్నారు. స్వతంత్ర సమరయోధుడు, పోరాటాల స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి మచిలీపట్నం నగర కార్పోరేషన్ గత సంవత్సర కాలం నుండి అనుమతులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్ లోని స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య కాంస్య విగ్రహానికి కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యదర్శి, కొట్టే వెంకట్రావు, రాధా రంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షుడు, బుల్లెట్ ధర్మారావు తదితరులు ఆదివారం పూలమాలలు వేసి ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలను స్మరించుకుని, పట్టాభి స్మారక భవన నిర్మాణానికి పాలకులు కలిగిస్తున్న అడ్డంకులకు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా , కొట్టే వెంకటరావు మాట్లాడుతూ అధికార పార్టీ ఎంపీ బాలశౌరి, అధికార పార్టీ శాసనసభ్యుడు పేర్ని నానిల మధ్య విభేదాలతో మచిలీపట్నం నియోజకవర్గం లో జరిగే అభివద్ధి పనులు కుంటు పడుతున్నాయని దుయ్యబట్టారు. స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకును మచిలీపట్నం కేంద్రంగా స్థాపించి మన మచిలీపట్నానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన మహనీయుడి పేరిట నిర్మించే స్మారక భవనాన్ని పేర్ని నాని అడ్డుకుని శు నకానందం పొందడం ద్వారా ఏమి ప్రయోజనం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు, వేమూరి రామకష్ణారావు, పి.వి. ఫణి కుమార్, ధూళిపాళ్ళ శ్రీరామచంద్రమూర్తి, కాపు సంక్షేమ సేన, రాధా రంగా మిత్రమండలి నాయకులు, నున్న అరవిందు కుమార్, మత్తి వెంకటేశ్వరరావు, క్రోవి పాండురంగారావు, వాలిశెట్టి సుధాకర్, మట్టా దత్తుడు, సూరిశెట్టి హరికష్ణ పాల్గొన్నారు.





విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన మచిలీపట్టణానికి చెందిన చెందిన ఇద్దరు విద్యార్థులను ఆదివారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 13 దేశాలకు సంబంధించి నేషనల్ ఆస్ట్రానమీ, సైన్స్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పోటీలలో మచిలీపట్నం లోని రవీంద్ర భారతి స్కూల్లో ఆరో తరగతి, ఎనిమిదో తరగతి చదువుతున్న ఆముదాలపల్లి జోత్స్న శ్రీలక్ష్మి, ఆముదాలపల్లి చిన్మయ వెంకట కార్తికేయకు సంస్థ గోల్డ్ మెడల్ తో గుర్తింపు ఇచ్చి ప్రోత్సహించడం ఎంతైనా అభినందనీయమని లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం మచిలీపట్నానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. 13 దేశాలు లో నిర్వహించిన పోటీలలో మచిలీపట్నం విద్యార్థులు స్థానం సంపాదించడం అభినందనీయమన్నారు. మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు పైడిపాముల గురు ప్రసాద్ మాట్లాడుతూ చిన్న వయసులో విద్యార్థులు ఇద్దరు అత్యున్నతమైన పురస్కారం పొందటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తాతా గోపి జొన్నల వెంకట నాగరాజు, జి డి వి నారాయణ ,తాడేపల్లి రమేష్ , సీతంశెట్టి పవన్ కుమార్, జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ప్రభు, ఆముదాలపల్లి శివ పూర్ణ, అధ్యాపకులు ,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



పేద విద్యార్థికి వంశీ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) : పేద విద్యార్థిని చదువుకు గన్నవరం ఎమ్మెల్యే ఆర్థిక అందించారు. వివరాల్లోకి వెళితే బాపులపాడు మండలం బాపులపాడు గ్రామం హనుమాన్ నగర్ కు చెందిన కోయారపాలేపు జ్యోతి ఏలూరు సి.అర్ రెడ్డి కాలేజ్ లో బి.కాం రెండవ సంవత్సరం చదువుతూ వారి ఆర్థిక పరిస్థితి బాగోలేనందున ఫీజు చెల్లించలేదు. దీంతో కాలేజ్ వారు ఫీజ్ చెల్లిస్తేనే ఫైనల్ ఎగ్జామ్స్ హాల్ టికెట్ ఇస్తానని అనటంతో గన్నవరం శాసనసభ్యులు వల్లభనేనీ వంశీ మోహన్ ఫోన్ కి ఆ విద్యార్థిని సమస్యను వివరిస్తూ మెసేజ్ పెట్టడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్పందించి కాలేజ్ యాజమాన్యంతో ప్రత్యేకంగా మాట్లాడి కాలేజీలో కట్టవలసిన మొత్తం 17 వేల రూపాయలను తన సొంత నిధుల నుంచి బాపులపాడు ఎంపీపీ కార్యాలయంలో విద్యార్థినిక ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెల్లించారు. ఎంపీపీ యార్రగొర్ల నగేష్, మండల పార్టీ అధ్యక్షులు నక్క గాంధీ, గ్రామ సర్పంచి సరిపల్లి కమలాకిరణ్, సచివాలయ కన్వీనర్ కొక్కిలిగడ్డ లత, ఎంపీటీసీ మత్తి లక్ష్మీ మాధవి శంకర్, యార్రగొర్ల వెంకటరామయ్య, పంజిగల నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లా డుతూ కూతురు చదువుకి సహాయం చేసిన ఎమ్మెల్యేకి, ప్రజా ప్రతినిధులకు కతజ్ఞతలు తెలిపారు.

5న అద్దంకి నాంచారమ్మ జాతర మహోత్సవం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో కష్ణా నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ నెల జాతర మహొత్సవం ఈనెల 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పామర్తి సీతారామయ్య తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి జాతరకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



బాడీబిల్డింగ్ విజేతకు అభినందనలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని బూధవాడ గ్రామానికి చెందిన నటుకుల పుల్లయ్య కుమారుడు నటుకుల కోటి పశ్చిమగోదావరి జిల్లా ఉండి భీమవరంలో గత నెల 30 వ తేదీన జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీబిల్డింగ్ పోటీలలో 65 కేజీల విభాగంలో ప్రథమ స్థానం, ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆదివారం టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్ గహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ కోటిని శాలువాతో సన్మానించి, అభినందించి రాష్ట్ర, జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ప్రశంసించారు. బూధవాడ గ్రామ మాజీ సర్పంచ్ పొట్టపొంగు బాబురావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కానూరి కిషోర్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్మనాభం సుబ్బారావు, బూదవాడ గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుగులోతు సోమ్లనాయక్ పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో నందిగామకు రెండోస్థానం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పుర పాలక సంఘం ఆస్థి పన్ను, మరియు ఖాళీ స్థల పన్నులు, వసూ ళ్లలో ఎన్టీఆర్ జిల్లాలో 2వ స్థానం, రాజ మహేంద్రవరం రీజియన్ (ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కష్ణాజిల్లా) పరిధిలో 7 వ స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరామ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలకసంఘము అడ్వాటైజ్ మెంట్ పన్ను వసూళ్ల రూ.2,27,946లు గత ఏడాది కన్నా వందశాతం అదనంగా వసూలు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ కలెక్షన్ ఆస్థి పన్ను, నీటి పన్ను మరియు ఖాళీ స్థల పన్నులు గత ఏడాది రూ.3.2 కోట్లు వసూళ్ళు చేయగా ఈ ఏడాది రూ.4.05 కోట్లు గాను రూ.3.56కోట్లు వసూళ్ల చేసినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వసూళ్ల సాధించిన కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బందిని శాలువలతో సత్కరించి అభినందించారు.



సిబ్బందిని అభినందిస్తున్న దృశ్యం

ఉద్యోగాల్ని భర్తీ చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1 న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారని మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. పట్టణంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. వెంటనే ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి, ఖాళీగా ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం కుటుంబరావు, కానూరి కిషోర్ బాబు, పొట్ట పొంగు బాబురావు, కళ్యాణం సూర్యప్రకాష్, మహమ్మద్ ఆజాద్, కమ్మాలపల్లి సైదేశ్వర రావు పాల్గొన్నారు.



మృతిచెందిన బాలుడు కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : పాయకాపురం చెరువులో పడి మృతిచెందిన బాలుడు దుర్గాప్రసాద్ మృతికి ప్రభుత్వం, నగరపాలక సంస్థ బాధ్యత వహించాలని, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. బాలుడు మృతిచెందిన చెరువు ప్రాంతాన్ని సిహెచ్.బాబురావు, ఇతర నాయకులు కలసి ఆదివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మతిచెందిన దుర్గాప్రసాద్ కుటుంబాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించాలన్నారు. కోట్లాది రూపాయల ఖర్చుతో పాయకాపురం చెరువు అభివద్ధి, పార్కు నిర్మాణం పనులు చేపడుతూ తగు రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం శోచనీయమన్నారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడం, తగు రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని, ఇప్పటికైనా నగరపాలక సంస్థ తగు రక్షణ ఏర్పాట్లు చేసి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన దుర్గాప్రసాద్ తండ్రి వికలాంగులు, మాట్లాడలేడు, వినపడదు, అక్క ఆరోగ్యం సక్రమంగా ఉండదని, కష్టాల్లో ఉన్న ఈ కుటుంబం కుమారుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ కుటుంబం పరిస్థితిని దష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నేతలు సిహెచ్. శ్రీనివాస్, నాగరాజు, శ్రీరామ్, శివ పాల్గొన్నారు.



చెరువును పరిశీలిస్తున్న సిపిఎం బృందం



కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన బోండా ఉమామహేశ్వరరావు

మృతిచెందిన బాలుడి కుటుంబాన్ని తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు ఆదివారం పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. స్థానిక టిడిపి కార్పోరేటర్, టిఎన్‌టియుసి నాయకులు, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంఎల్‌ఎ



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మత్స్య శాఖ అభివద్ధికి ప్రభుత్వం ఎనలేని కషి చేస్తుందని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో 1 లక్ష 75 వేల చాప పిల్లలను ఉదయభాను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం, అభివద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాలలో చెరువులను అభివద్ధి చేస్తూ మత్స్యశాఖ ఆధ్వర్యంలో చాప పిల్లలను పెంపకందారులకు అందిస్తున్నామని అన్నారు. మత్స్యకారులకు చేపలు పట్టేందుకు వలలు, పడవలను అర్హత బట్టి ఇస్తున్నామని తెలిపారు. మత్స్యసంపద ఎగుమతుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని అన్నారు. రాష్ట్రంలో మత్స్య పరిశ్రమను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు జొన్నబట్ల సతీష్ శర్మ, నాయకులు చలమల శ్రీను, కాకనబోయిన ఆదినారాయణ పాల్గొన్నారు.

మట్టల ఆదివారం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మండలంలో పలు గ్రామాలలో మట్టల ఆదివారం పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రామిరెడ్డిపల్లి సి.ఎస్.ఐ చర్చి సంఘ పెద్దల ఆధ్వర్యంలో కొండూరు పారిస్ ఫాదర్ ఊర్ల మోహన్రావు క్రీస్తు సందేశాన్ని మట్టాల ఆదివారం విశిష్టతను తెలిపారు. క్రీస్తు భక్తి గేయాలు ఆలకిస్తూ గ్రామాల్లోని పురవీధులు మట్టల ఆదివారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దైవ సేవకులు, శ్రమ దిన దీక్షా స్వాములు ,భక్తులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల కేంద్రంలో సిఎస్ఐ క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో మట్టలాదివారపు ఊరేగింపు ఘనంగా జరిగింది. రెవ జి విశ్వనాథ్ ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులు పూలతో అలంకరించిన ఈతమట్ట లను చేతపట్టుకొని గ్రామ ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా దైవసందేశం అందించారు. కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** మండలంలోని చిట్యాల సింగవరం, కన్నవీడు, వత్సవాయి, దబాగుపల్లి గ్రామాల్లో మట్టాల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పురుషులు ఈత ఆకులు,పట్టుకుని, వీరి వీధి తిరుగుతూ పాటలు పాడుతూ నిర్వహించారు. మహిళలు, పురుషులు పాల్గొని భక్తి పాటలతో నిమగ్నం అయ్యారు.

ఘనంగా సత్యమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలంలోని అంబారుపేట గ్రామం నందు ఆదివారం శ్రీ సత్యమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం , గ్రామ బోనాల కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ లు పాల్గొన్నారు. శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం పొందారు. రెండో రోజు జాతరలో ఆలయ ఈవో కే. నాగరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు నందిగామ సుబ్బారావు, సూరేపల్లి వీరభద్రరావు, దుర్భాకుల రఘునాథ శర్మ అవధాని ఆధ్వర్యంలో మంత్రోచ్చారణ నడుమ గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణం ,కలశ స్థాపన, మండపరాధన, శ్రీ సత్య మ్మ అమ్మవారికి పంచామతాలతో పంచసూక్త విధానంగా స్నాపన ప్రత్యేక అలంకరణ కుంకుమార్చన పూజలు జరిగాయి.అనంతరం మూలమంత్ర హెూమాది క్రతువులు పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పదో తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఈ మూడు కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని మండల విద్యాశాఖాధికారి రవీంద్ర నాయక్ తెలిపారు. ఆదివారం ఈ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండలం నుంచి పదవ తరగతి విద్యార్థులు మొత్తం 484 మంది పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. మూడవ తేదీ నుంచి ప్రారంభమై 18వ తేదీ వరకు పరీక్షలు జరుగు తాయని, ప్రతి పరీక్షకు ఒకరోజు సెలవు వుంటుందని, గతంలో జరిగిన పరీక్షలకు భిన్నంగా ఈసారి విద్యార్థులు 6 పేపర్లు మాత్రమే రాస్తారని అన్నారు. పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని, 30 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి -తిరువూరు : ఈనెల ఒకటి నుండి మోడీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుడాన్ని ఖండి స్తూ సిపిఎం తిరువూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బోసుబొమ్మ ఆటో స్టాండ్ సెంటర్ లో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వ ర్గ సభ్యులు ఎం.నాగేంద్రప్రసాద్ మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎంల చెల్లింపులపై పన్నులు వేయడమేకాకుండా టోల్ టాక్స్ కిలోమీటర్ కి నాలుగు రూపా యలు చొప్పున పెంచిందన్నారు. సిమెంటు ధర్లు, ప్రజారోగ్యానికి చెంది న మందుల ధర్లను పెంచటం, నెల, నెలా ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంటు చార్జీలు పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే ప్రధాన రాజకీ య పార్టీలు అయినా వైసిపి, టిడిపి జన సేన పార్టీలు మొద్దునిద్ర వీడి స్పం దించాలని నాగేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుల్లపల్లి వెంక టరత్నం, ఎస్వీ భద్రం, ఎం.ప్రభాకరరా వు, బి.వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీని వాసరావు, నూకల సత్యనారాయణ, షేక్ నాగుల్ మీరా, సత్తార్, రమేష్ విష్ణు, చెరుకు సత్యనారాయణ, మాచి బోయిన వెంకట్రావు, కూరపాటి వెంకట రత్నం, కార్యకర్తలు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

కేంద్రం కిచిడి వైద్యం ప్రతిపాదనను విరమించుకోవాలి

ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కేంద్రప్రభుత్వం ఇంటిగ్రేట్ మెడిసిన్ పేరుతో ప్రజలకు అందించాలని చూస్తోన్న కిచిడి వైద్యాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ తెలిపారు. ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో మూడురోజులపాటు స్థానిక ఐఎంఎ హాలులో రాష్ట్ర



సత్కారాన్ని అందుకుంటున్న రవికృష్ణ

సదస్సు నిర్వహించారు. ఆదివారం సదస్సు ముగింపు సందర్భంగా రవికృష్ణ మాట్లాడారు. ఆధునిక వైద్యాన్ని ఆయుర్వేదం, హోమియోపతి, సిద్ధ వైద్యాలను కలగలిపి ఒక కిచిడి వైద్యాన్ని ప్రజలకు అందించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు. దీనికి ఇంటిగ్రేట్ మెడిసిన్‌గా పేరు పెట్టిందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య విధానాలన్నింటిపై ఐఎంఎకు అపారమైన గౌరవం ఉందన్నారు. వైద్య విధానాలను స్వతంత్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రజలు కోరుకున్న వైద్యం అందించాలే తప్ప, ప్రభుత్వానికి కావాల్సిన వైద్యం కాదన్నారు. కేంద్రం స్థాయిలో వైద్యుల రక్షణ చట్టాన్ని తేవాలని, డాక్టర్లపై జరుగుతున్న దాడులకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించిన విధానాలు, నిర్ణయాలు తీసుకునేతప్పుడు ఐఎంఎ అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఎంత ప్రయత్నం చేసిన కొన్ని సమయాల్లో రోగిని బ్రతికించలేని పరిస్థితుల్లో రోగి కుటుంబ సభ్యులు డాక్టర్లపై దాడులు చేయటం శోచనీయం. డాక్టర్ల దాడి జరిగిన నేపథ్యంలో 3 ఏళ్ళ శిక్షా చట్టాన్ని 7 ఏళ్ళ శిక్షకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం చట్టంలో మార్పులు చేయాలని కోరారు.

జోన్ 2 రీజినల్ అకాడమీ కాన్ఫరెన్స్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఐఎంఎ రాష్ట్ర కాన్ఫరెన్స్ స్థానిక ఐఎంఎ హాలులో నిర్వహించారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి ఐఎంఎ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జోన్ 2 రీజినల్ అకాడమీ కాన్ఫరెన్స్ వైద్యరంగంలో ఉన్న వైద్యుల సమర్థతను కాపాడటానికి, వైద్య రంగంలోని కొత్త, అభివద్ధి చెందుతున్న ప్రాంతాల గురించి తెలుసుకునేందుకు సహాయపడింది. స్థానికంగా ఉండే డాక్టర్లకు వైద్యవత్తిలో ప్రత్యేకమైన శిక్షణ అందించారు. వివిధ శాఖలు, సూపర్ స్పెషలిస్ట్, లేటెస్ట్ టెక్నాలజీస్ ఇన్ మెడికల్ ఫీల్డ్, వైద్యంలోని మెళుకువలు, రీసెర్చ్ గూర్చి ఇక్కడ అనుభవజ్ఞులైన వైద్యులు వివరించారు. అంతేకాక కంటిన్యూయింగ్ మెడికల్ అర్హత కొరకు ఆరు క్రెడిట్ గంటలు (పాయింట్లు) పొందే అవకాశం కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వైద్యులకు కలుగుతుంది. టీమ్ ఐఎంఏ పర్యవేక్షణలో రీజనల్ అకాడమీ కాన్ఫరెన్స్



ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సెక్రటరీ ఫణిధర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రథమంగా షుగర్ వ్యాధి లక్షణాలు, చికిత్స, అత్యాధునిక చికిత్సా విధానం డాక్టర్ మురళీకష్ణ వివరించారు. డాక్టర్ సతీష్ రెడ్డి కిడ్నీ సంబంధించిన వ్యాధులు, నివారణ, రీసెర్చ్ తెలియచేశారు. డాక్టర్ దుర్గా నాగరాజు ఎముకల విభాగంలో జన్యు సంబంధమైన వ్యాధులు, నివారణ వివరించారు. డాక్టర్ రవి కుమార్, చిన్నపిల్లల ఆపరేషన్లలో లేటెస్ట్ టెక్నిక్స్ విసిదీకరించారు. డాక్టర్ సోమశేఖర్ గుండె వ్యాధులు, అత్యవసరంగా డాక్టర్లు పేషెంట్లకు తీసుకోవాల్సిన మెళుకువలు, ఆధునిక వైద్యం తెలిపారు. డాక్టర్ ప్రత్యూష ఆధునిక ఇన్ఫెర్టిలిటీ ట్రీట్మెంట్, కంప్యూటర్ అసిస్టెంట్ టెక్నాలజీ గూర్చి స్త్రీల వైద్య నిపుణులకు వివరించారు. ప్రొఫెసర్ డాక్టర్ అశ్విని కుమార్ రక్తపోటు గూర్చి డాక్టర్లకు చక్కగా విశదీకరించారు. రక్తంలోని విషపూరిత రసాయనాలను డయాలసిస్లో నిర్మూలించడంపై రిసర్చ్ కంప్యూటర్ టెక్నాలజీ సహాయంతో అందించారు. పాము కాటుకు రూరల్ ప్రాంతాల వనరులతో చికిత్స విధానం డాక్టర్ డిఆర్కె ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసాచారి, ఐఎంఏ మచిలీపట్నం శాఖ అధ్యక్షులు డాక్టర్ శివప్రసాద్, కార్యదర్శి డాక్టర్ వై బాల సుబ్రమణ్యం, ఏపిఎంసి అబ్జర్వర్ డాక్టర్ సుభాష్ చంద్ర బోస్, పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జి బి ఆర్ ఫౌండేషన్, ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో పెనుబోతు వెంకటేశ్వరరావు స్మారక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహణ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీమన్నారాయణ

కొనసాగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ వైద్యులు గోపాలం శివన్నారాయణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో 144 మంది రోగులు వైద్య సేవలు పొందారు. బీపీ, షుగర్, ఫిట్స్(మూర్ఛ) పక్షవాతం, వ్యాధులకు పరీక్షించి , రూ రెండు వందలకే రెండు నెలలకు సరిపడా మందులు అందించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు , పి సురేష్ చంద్రారెడ్డి, లు ఫార్మా సిస్ట్ లు మాలతి,రాజశేఖర్,ఆలి,చండిక రాంబాబు,,పి.నాగయ్య, ఎన్ ఎస్ నారాయణ, ఎం.రాధిక ,రావి.వెంకట్రావ్ లు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయానికి యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. సుమారు 20వేల మంది భక్తులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి ముక్కుబడులను తీర్చుకున్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం గోపి, కార్య నిర్వహణ అధికారి సురేష్ బాబు భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు.

నేడు కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే నిరుద్యోగ సమస్య : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నానాటికి పెరిగిపోతోందనీ, దానికి ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగ కల్పన విషయంలో ఒక ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తూ తన వైఫల్యాన్ని కప్పిపుచ్చు పోవడానికి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. కొద్ది రోజుల క్రితం ముగిసిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ విషయంలోనూ అనంతరం ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయంలోనూ అంకెల గారడీతో



ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నం చేసిందన్నారు. ప్రభుత్వమే సొంతగా సంపద సృష్టించే ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టి తద్వారా ఉద్యోగాలు కల్పించడం మొదటి విధానం కాక రాష్ట్రంలో ప్రైవేటు పెట్టుబడులు పెట్టే వారికి భరోసా కల్పించి పరిశ్రమల స్థాపించేలా ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వం ఈ రెండు విషయాల్లోనూ విఫలం కావడంతో నిరుద్యోగులు నిరాశ, ఆందోళనకు లోనవుతున్నారని బుద్ధ ప్రసాద్ తెలిపారు.

జై భీమ్ దీక్షలు స్వీకరించేలా చైతన్య పర్చాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్రంలోని ప్రతి దళితవాడలో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జై భీమ్ దీక్ష స్వీకరించేలా చైతన్యపర్చాలని విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు సూచించారు. మండల పరిధిలోని పాత ఎడ్ల లంకలో ఆదివారం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ ఆధ్వర్యంలో 200 మంది జై భీమ్ దీక్ష స్వీకరించారు. భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ సుదర్శనం వీరందరికీ పంచశీల కండువాలు కప్పి దీక్ష ఇచ్చారు. బౌద్ధమంటే మతం కాదని విలువలతో కూడిన జీవన విధానమన్నారు. జై భీమ్ దీక్ష తీసుకున్న వారంతా అంబేద్కర్ సూచించిన మార్గంలో పయనించి సమాజానికి ఆదర్శనీయంగా నిలవాలన్నారు. జై భీమ్ దీక్షకు ప్రాచుర్యం తెచ్చిన దళిత నేత దోవా గోవర్ధన్‌కు సత్తిబాబు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్, రిటైర్డ్ ఈవోపీఆర్డి దాసి సీతారామరాజు, సెవెన్ న్యూస్ రిపోర్టర్ రమేష్, యువకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోకా సత్తిబాబు

ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించటమే లక్ష్యం

ఎన్ఆర్జిఎస్ ప్రొసీడింగ్ ఆఫీసర్ శ్రీలత

ప్రజాశక్తి-పమిడిముక్కల

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగమనీ, పనులు దొరకని కాలంలో ఈ ఉపాధి ఎంతో ఉపయోగపడుతుందని ఎన్ఆర్జిఎస్



మాట్లాడుతున్న ఎంపిడిఒ సుధాప్రవీణ్

ప్రొసీడింగ్ ఆఫీసర్ శ్రీలత అన్నారు. ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీలో భాగంగా పమిడిముక్కలలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి పనుల్లో పర్యవేక్షణలో లోపం రాకుండా సామాజిక తనిఖీని చేపడుతున్నామన్నారు. రూ.7221లు ఉపాధి పనుల ద్వారా సామాజిక తనిఖీల ద్వారానూ, పంచాయతీరాజ్ పనుల ద్వారా రూ.14,564రికవరీ చేస్తామన్నారు. తాడంకి, పమిడిముక్కల, కృష్ణాపురం గ్రామాల్లో కాల్వల పనులు ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్నాయన్నారు. అలీనాకిపాలెం, పత్తేలంకలో తక్కువ పనులు జరుగుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో పమిడిముక్కల ఎంపిడిఒ సుధాప్రవీణ్, ఎపిఒ వెంకటేశ్వరరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, పంచాయతీరాజ్ ఎఇ శరాబందిరాజు తదితరులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించండి

పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే వంశీ సూచన

ప్రజాశక్తి-గన్నవరం

సోమవారం నుంచి జరిగే 10 వ తరగతి పరీక్షలను రాస్తున్న గన్నవరం నియోజకవర్గంలోని విద్యార్థులు సమర్ధవంతంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ పిలుపునిచ్చారు. బాల బాలికల భవిష్యత్తు నిర్ణయించేది టెన్త్ క్లాసేనని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని పేర్కొన్నారు.



తోపుడు బండ్లు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు

వద్దే బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు బాధ్యుడు వద్దే సాయిశోభన్ ఆధ్వర్యంలో ఇద్దరికి ఉపాధి నిమిత్తం తోపుడు బండ్లు


తోపుడుబండ్లు అందజేస్తున్న బోడే ప్రసాద్ తదితరులు

ఆదివారం అందజేశారు. పెనమలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై వద్దే సాయి శోభన్ సేవలను ప్రశంసించారు. యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. నారా చంద్రబాబునాయుడు, లోకేశ్ యువతకు ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఉయ్యూరు మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు గుర్నాధరావు, కుటుంబరావు, జయదేవ్ నజీర్, రమణ తదితరులు పాల్గొని సాయి శోభన్ ను అభినందించారు.

టాప్ టెన్‌లో ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఎస్‌సి ఇమాగో ర్యాంకింగ్ ఏజెన్సీ ప్రకటించిన వాటిలో అత్యుత్తమ వైద్య సంస్థల్లో టాప్ టెన్ స్థానం సాధించినట్లు వైద్య సంస్థ నిర్వాహకులు గుళ్లపల్లి ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యుత్తమ వైద్య సంస్థలలో పరిశోధనా ఉత్పాదన, ప్రచురణ, ఆవిష్కరణలతో పాటు పేషెంట్లకు అత్యుత్తమ వైద్యం అందించడం కారణంగానే తమ వైద్య సంస్థకు టాప్ టెన్ ర్యాంకింగ్ లభించిందని తెలిపారు. ఈ ర్యాంకింగ్‌కు ప్రకటించేందుకు గత ఐదు సంవత్సరాలను డేటా పరిశీలించారని ఈ జాబితాలో నేత్ర సంరక్షణా సంస్థలలో తమది అత్యుత్తమంగా ఉందని తెలిపారు.

ఐసిఐసిఐ ప్రు గోల్డ్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇప్పుడు ఐసిఐసిఐ ప్రు గోల్డ్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. వినూత్నమైన, దీర్ఘకాలిక పొదుపు పథకమన్నారు. వినియోగదారులు తమ వైవిధ్యమైన ఆర్థికావసరాలను అందుకునేందుకు తోడ్పడే రీతిలో అదనపు ఆదాయాన్ని సష్టించేలా దీనిని తీర్చిదిద్దారన్నారు. జీవితాంతం ఖచ్చితంగా ఆదాయం పొందే అవకాశంతో పాటుగా ఈ పథకంలోని జీవిత బీమా కవరేజీ కుటుంబానికి ఆర్థిక భద్రతను సైతం అందిస్తుందన్నారు. వినియోగదారుల వైవిధ్యమైన అవసరాలను తీర్చే రీతిలో ఐసిఐసిఐ ప్రు గోల్డ్ ఇమీడియట్ ఇన్‌కమ్, ఇమీడియట్ ఇన్‌కమ్ విత్ బూస్టర్, డిఫర్డ్ ఇన్‌కమ్ అనే మూడు వేరియంట్లలో లభ్యమవుతుందన్నారు.

భవానీపురం పార్కును సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వన్‌టౌన్: భవానీపురం 42వ డివిజన్ ట్రెండ్స్ వద్దగల వైయస్ఆర్ పార్కును ఆదివారం మాజీ మంత్రి, పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ వాకర్స్ సభ్యులతో సమావేశంలో పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విధ్యాధరరావు, స్థానిక కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి, వక్కలగడ్డ శ్రీకాంత్, కేసరి కష్ణా రెడ్డి, లంకిరెడ్డి కష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : సిఐ



ఆకతాయిలకు కౌన్సిలింగ్ ఇస్తున్న టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-వన్‌టౌన్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం ఆకతాయిలను హెచ్చరించారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోలీసులు విస్తతంగా పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులు గురి చేస్తూ రోడ్డు మధ్యన ఆకతాయిలు చేస్తున్న చేష్టలపై నిఘా పెట్టారు. టైనర్‌పేట అడ్డరోడ్డు పంజా సెంటర్ వివిధ ప్రాంతాల్లో ఆకతాయి చేష్టలతో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ ఉన్న యువతను పోలీస్ స్టేషన్‌కు తీసుకుని వచ్చి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆకతాయిలకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకుని అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రాజా నరేంద్ర, కొత్తపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'చట్టసభల్లో గోదావరి గళం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: సీతానగరంలోని ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన శ్రీపాద శ్రీనివాస్ రచించిన 'చట్టసభల్లో గోదావరి గళం' అనే పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్సార్‌పార్టీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస కుమార్, ఎంఎల్ఎస్ ప్రసాద్‌బాబు, అసోసియేషన్ కార్యదర్శి నరసరాజు, గుండు జనార్ధన్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, రాము, చిదంబరం, చిన్ని తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొని పుస్తక రచయితకి చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు.



వైభవంగా పవళింపు సేవ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం రాత్రి శ్రీ సీతారామ స్వామి వార్ల పవళింపు సేవ కార్యక్రమం వైభవంగా జరిగింది. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీరామ నవమి వేడుకలలో నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా నిత్యం జరుగుతున్న పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శ్రీ నగరాల సీతారామస్వామి వారి దేవాలయాన్ని కన్నుల పండుగగా అలంకరించారు. నిత్యం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి), గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, బంక హనుమంతరావు, తమ్మిన సూర్యకుమారి, పనుకు రమ, ఈది ఎల్లా రాజారావు, పోతిన వెంకట ధర్మారావు, ఈది ఎల్లారావు, భోగవల్లి శ్రీధర్, పిళ్ళా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు, బెవర సాయి సుధాకర్, కామందుల నరసింహారావు, చొక్కర దుర్గాప్రసాద్, గూడేల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.





మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్

మహిళల ఆర్ధికాభివృద్ధికి సీఎం జగనన్న కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక 45వ డివిజన్ కబేళ రోడ్డులోని సచివాలయాల వద్ద 42, 43, 44, 45వ డివిజన్లలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు వైయస్ ఆర్ ఆసరా పథకం క్రింద మూడవ విడత రుసుము విడుదల కార్యక్రమం జరిగింది. 464 స్వయం సహాయక సంఘాల్లోని 4,640 మందికి రూ.4,11,69,963 చెక్కును అందచేశారు. అనంతరం ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పడిగపాటి చైతన్య రెడ్డి , బాపతి కోటి రెడ్డి, మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య, క్లస్టర్ ఇన్‌చార్జి కేసరి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

'పది'కి సర్వం సిద్ధం

హాజరుకానున్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను భద్రపరిచేందుకు జిల్లాలో 35 పోలీస్ స్టేషన్‌లను స్టోరేజ్ కేంద్రాలుగా గుర్తించగా, పరీక్షల నిర్వహణకు ఇద్దరు అదనపు డిపార్టిమెంట్ అధికారులను , ఐదు ఫ్లైయింగ్ స్కాడ్‌లను, ఏర్పాటుచేశారు. సి కేటగిరి కేంద్రాలకు 14 మంది రూట్ ఆఫీసర్లను, అదనంగా మరో 12 మంది రూట్ ఆఫీసర్లను ఏ,బి కేంద్రాలకు నియమించారు. 12 మంది అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను, 1,354 ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కాబట్టి , 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా కేంద్రాల నిర్వాక్షీహకులకు ఆదేశాలు ఇచ్చారు. పరీక్ష సమయాలలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆయాశాఖాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పరీక్షల కేంద్రాలకు విద్యార్థులు చేరుకునే విధంగా ఆయా సమయాలలో ఆదనపు బస్సులను ఏర్పాటుచేశారు. హాల్‌టిక్కెట్ కలిగిన విద్యార్థులకు ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణానికి అనుమతించడం జరుగుతుందని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రకటించారు. వేసవి సందర్భంగా విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులు ఏర్పాట్లు చేశారు.

పిడుగుల బీభత్సం

కొమరవోలు గ్రామానికి చెందిన కారే ఇసాక్ (24)కు బలమైన గాయాలయ్యాయి. నందివాడ మండలం జొన్నపాడులో నందివాడ మండల ఉపాధ్యక్షులు జయరాజుకు చెందిన నాలుగు ఎకరాల వరిగడ్డివామి దగ్ధమైంది. గుడివాడ గుడ్‌మెన్‌పేట చర్చి పక్కన కొబ్బరి చెట్టు దగ్ధమైంది. గుడివాడ రూరల్ మండలం తట్టివర్రు గ్రామంలో పొట్లూరి వెంకటేశ్వరరావుకు చెందిన రెండున్నర ఎకరాల వరి కుప్ప దగ్ధమైంది.

ఇలపర్రులో తడిచిన ధాన్యం

అకాల వర్షాలకు అపార నష్టం వాటిల్లింది. ధాన్యం రాసుల్లోకి వర్షపు నీరు చేరింది. బుడమేరు డ్రైయిన్ పోరంబోకు భూమి 200 ఎకరాల్లో నందివాడ మండలంలోని ఇలపర్రు పంచాయతీ లక్ష్మీనరసింహపురం గ్రామానికి చెందిన 70 మంది రైతులు ముందస్తుగా దాళ్వా వరి సాగు చేశారు. యంత్రాలతో నూర్పిడి చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు నిలిపేయటంతో సాగు భూముల్లోనే ధాన్యం రాసులు పరజాలు కప్పి నిల్వ ఉంచారు. ఈదురుగాలలకు రాసులపై కప్పిన పరదాలు ఎగిరిపోయాయి. భారీ వర్షానికి రాసుల్లోకి నీరు చేరింది. 75 కిలోల బస్తాలు 8 వేలు నీట తడిచినట్లు సమాచారం. బస్తా రూ.1530 చొప్పున తడిచిన ధాన్యం విలువ రూ.12.24 లక్షలు ఉంటుందని అంచనా. లక్ష్మీనరసింహపురానికి చెందిన రైతులు పమిడి సింహాచలం, తుప్పల దార్మికరావు, పమిడి అక్కారావు, నానుపాతుల ప్రభాకరరావు తదితరులు తమకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు వాపోతున్నారు. తడిచిన దాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తడిచి ముద్దయిన ధాన్యపు రాశులు

గన్నవరం (హనుమాన్ జంక్షన్) : అకాల వర్షాలకు పొలాల్లో నీరు నిలిచిపోయి వందల ఎకరాల్లో వరి కుప్పలు తడిసిపోయిన సంఘటన ఆదివారం బాపులపాడు మండలంలో చోటుచేసుకుంది. కాకులపాడు, తిప్పనగుంట, ఆరుగొలను, చిరివాడ గ్రామాల్లో ధాన్యం రాశులు తడిశాయి. గాలి, వర్షంతో పాటుగా పిడుగుపాటుకు రెండు వరి కుప్పలు దగ్ధమయ్యాయి. యాజ్ఞవరపు హరిబాబుకు చెందిన రెండు ఎకరాలు, యాజ్ఞవరపు వేకటేశ్వరారావు 2 యకరాలు కాలి బూడిద అయ్యాయి. వీరిద్దరూ అన్నదమ్ములు. రూ.30 వేలు నష్టం సంభవించింది. కాకులపాడులో వరి కుప్పల్లోకి నీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కరెంట్ సరఫరా నిలిచిపోవటంతో ప్రజానీకం ఇబ్బందులు పడ్డారు. తిప్పనగుంటలో పిడుగు పాటుకు గురై దేవరపల్లి వసంతరావుకు చెందిన ఎకరంన్నర వరి కుప్ప దగ్ధమైంది.

కంచికచర్లలో లోతట్టు ప్రాంతాలు జలమయం

కంచికచర్ల : కంచికచర్ల మండలంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి కొద్దిసేపు తీవ్ర ఎండ, అంతలోనే మబ్బులు పడుతూ ఉమ్మతీసింది. మధ్యాహ్నం 2 గంటలు దాటిన తర్వాత వాతావరణం చల్లబడింది. అంతలోనే ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల చెట్లు నేలకొరిగాయి. భారీ వర్షానికి డ్రైన్ లలో నీరు పారుదల కాక రోడ్లపైకి చేరింది. జుజ్జూరు రోడ్డు, బస్టాండ్‌లో వర్షం నీరు ప్రవహించింది. స్థానిక వసంత కాలని, 8 వ వార్డులో లోతట్టు ప్రాంతాల జలమయమయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి మండల పరిధిలో సాగు చేసిన మునగతోటలు కొమ్మలు విరిగిపడ్డాయి. మండల పరిధిలో కల్లాల్లో ఆరబోసిన మిర్చి పంట తడవకుండా రైతులు హడావుడిగా పట్టాలు కప్పారు. మొక్కజొన్న పంటకు నష్టమని రైతులు వాపోతున్నారు. పత్తి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఇళ్ళల్లోనే నిల్వ చేశారు. తరచూ వర్షాలు కురుస్తుండటం వల్ల నిల్వ చేసిన ప్రత్తి ని కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

మామిడి రైతులకు తీవ్ర నష్టం

విజయవాడ రూరల్ : మండలంలో ఉరుములు మెరుపులతో ఈదురు గాల్పులతో కూడిన భారీ వర్షం ఆదివారం కురిసింది. పలు పంటల రైతులకు తీవ్ర నష్టం సంభవించింది. ప్రధాన జొన్న, మామిడి కి అపార నష్టం వాటిల్లిదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 1200 ఎకరాల్లో రెండో పైరు పంటగా రైతులు సాగు చేస్తున్నారు. మరో ఒకటి, రెండు నెలల్లో పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం పడడంతో ఎకరాకు వేలాది రూపాయలు నష్టం వస్తోంది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం సష్టించిన బీభత్సానికి నున్న సబ్ స్టేషన్ పరిధిలో చెట్లు విద్యుత్ స్తంభాలు పై కొరిగాయి. ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. దీనితో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మామిడి కాయలు నేలరాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

బిరుదు యామినికి అవార్డు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

గత సంవత్సరం డిసెంబర్‌లో 21 రోజులపాటు, రోజుకొక థీమ్‌తో, రోజు ఒక చిత్రం వేసే విధంగా



అవార్డును స్వీకరిస్తున్న బిరుదు యామిని

నిర్వహించిన కలాయజ్ఞ చిత్రలేఖనం పోటీల్లో 400 మంది చిత్రకారులు పోటీ పడగా, మోస్ట్ కమాండబుల్ ఆర్టిస్ట్ గా మచిలీపట్నం కేంద్రీయ విద్యాలయం చెందిన 8వ తరగతి విద్యార్థిని బిరుదు యామిని ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్‌లో బిరుదు యామినికి కలయజ్ఞ ఆర్ట్ వారు అవార్డును ప్రధానం చేశారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గహాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం నుండి పరీక్షలు ప్రారంభం కానుండడంతో శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు పాఠశాల కిషోర్ నాయుడు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఆదివారం అవనిగడ్డ సీతాలంకలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ బాలికల వసతి గృహంలోని 20 మంది విద్యార్థిని విద్యార్థులకు వీటిని అందజేశారు. మోపిదేవిలో 20 మంది, నాగాయలంకలో 18 మంది, కోడూరులో 8 మంది, చల్లపల్లిలో నలుగురు పదో తరగతి విద్యార్థులకు వీటిని అందజేసినట్లు శ్యామ్ కిషోర్ నాయుడు తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో పాటించవలసిన మెలకువలను కూడా వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఓ సాల్మన్ రాజు, హెచ్ డబ్ల్యు ఓ లు ఆర్.ప్రసాదరావు ఎన్ బాబురావు సిబ్బంది పాల్గొన్నారు

నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు : ఎంఇఒ

అవనిగడ్డ : సోమవారం నుండి అవనిగడ్డ లోని నాలుగు సెంటర్లలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ ఎన్ శివశంకరరావు తెలిపారు. అవనిగడ్డ మండలంలో మొత్తం 558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. ఇందులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 290 మంది విద్యార్థులు కాగా మరో 268 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో విద్యనుభ్యసించే వారు ఉన్నారని చెప్పారు. వీరంతా అవనిగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎన్‌ఆర్ఐ, వికాస్, చైతన్య, నారాయణ పాఠశాలల్లో పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని కవుతరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మత్తి అన్వేష్ చంద్ర జ్ఞాపకార్థం తండ్రి మత్తి వెంకట రమేష్ 11 ప్యాడ్లు, పెన్నులు, స్కేలు వితరణ చేసినట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పివిఎన్ఎల్ పద్మావతి తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం సాధించాలని రమేష్ కోరారు.

అరుణాచలం టూర్‌కు బస్సు సర్వీసు : డిఎం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ నుండి మంగళవారం రాత్రి 7 గంటలకు అరుణాచల గిరి యాత్ర బస్సు సర్వీస్ బయలుదేరుతుందని డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. ఈ సర్వీస్ బుధవారం ఉదయం శ్రీకాళహస్తి దర్శనం చేసుకొని మధ్యాహ్నం కాణిపాకం విగ్నేశ్వర స్వామి దర్శనం చేసుకుని గుడిలో భోజనాలు చేసి సాయంత్రం శ్రీపురం గోల్డెన్ టెంపుల్ చేరుకుని దర్శనం చేసుకొని అదే రోజు రాత్రి అరుణాచలం చేరుకొని గురువారం పౌర్ణమి రోజు ఉదయం గిరి ప్రదక్షిణ, దర్శనం చేసుకుని అదే రోజు సాయంత్రం బయలుదేరి శుక్రవారం ఉదయం 8.00 గంటలకు గన్నవరం చేరుకుంటారని వివరించారు. సూపర్ లగ్జరీ బస్సు 2 ప్లస్ 2 సీటర్. పుష్ బ్యాక్ ఉంటుందన్నారు. టికెట్ రూ.2700 ఉందని పేర్కొన్నారు.

దళితుడిననే పెత్తందారుల చిన్నచూపు

పెదపాలెం సర్పంచ్ ధర్నా రాజేష్ ఆవేదన

ప్రజాశక్తి-అవనిగడ్డ

తాను ఎస్సీ సర్పంచిని అవ్వటం వల్లనే తన పట్ల ప్రభుత్వ పెద్దలు, గ్రామంలోని ఆధిపత్య కులాల వారు చిన్న చూపు చూస్తున్నారనీ, తనకు తెలియకుండా గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నారని నాగాయలంక మండలం పెదపాలెం



గ్రామానికి చెందిన సర్పంచ్ ధర్నా రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ 2019లో పెదపాలెం పంచాయతీ పరిధిలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రోడ్లు మంజూరయ్యాయన్నారు. గ్రామంలో మాజీ సర్పంచ్ శనివారం ఉదయం సిమెంట్ రోడ్లు వేస్తున్నట్లు పనులు ప్రారంభించారని తెలిపారు. దీనిపై తాను తన పంచాయతీ పరిధిలో తెలియకుండా రోడ్లు ఎందుకు వేస్తున్నారని గ్రామ ప్రజలు అడిగితే తానేమి సమాధానం చెప్పాలని శుక్రవారం పంచాయతీరాజ్ డిఇల దృష్టికి తీసుకెళ్లానన్నారు. అయినా ఉపయోగం లేదన్నారు. రోడ్లమీద సిసి రోడ్లు వేస్తున్నారని ఇదేమని అడిగితే నీకు చెప్పనవసరం లేదంటూ 2019 సంవత్సరంలో శాంక్షన్ అయ్యాయని చెప్పారన్నారు. ఇప్పుడు నిధులు వచ్చినందున రోడ్లు వేస్తున్నట్లు మాజీ సర్పంచ్, కాంట్రాక్టర్‌తో కలిసి తనతో వాగ్వాదానికి దిగారన్నారు. వెంటనే ఈ విషయమై డిపిఒ, డిఎల్‌పిఒ దృష్టికి తీసుకెళ్లానన్నారు. నాగాయలంక ఎంపీడీవోకు మెమోరాన్ని కూడా ఇచ్చినట్లు చెప్పారు. సర్పంచ్‌కు న్యాయం చేయాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు అవనిగడ్డలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన తెలిపారు.

కరాటే విజేతలకు అనగాని అభినందన

ప్రజాశక్తి-గన్నవరం

మార్చి 29, 30 తేదీల్లో గోవాలో మనోహర్ పార్కర్ ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారులను గన్నవరం ఎంపిపి అనగాని రవి అభినందించారు. ఆదివారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా



క్రీడాకారుడిని అభినందిస్తున్న అనగాని రవి

మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కరాటే విజేతలను అభినందించారు. కరాటే మాస్టర్ వుప్పులూరి వెంకటరావు శిక్షణలో కటాస్ అండర్-14 విభాగం ప్రథమస్తానంలో జె.సాయి రోషన్,పి.షణ్ముఖసాయి గోల్డ్ మెడల్స్, ద్వితీయ స్థానంలో కె.చంద్రచూడ్, డి.మాన్య, డి.మద్విత వరుసగా గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. అండర్-14 కుముతే విభాగంలో కె.చంద్రచూడ్, పి.షణ్ముఖసాయి, డి.మాద్విత ప్రథమ స్థానంలో నిలచి బంగారు పతకాలు సాధించారు. ద్వితీయ స్థానంలో జె.సాయి రోషన్ నిలిచి వరుసగా గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరావు, విక్టర్‌బాబు, ముక్కామల సుబ్బారావు, చిళ్లపల్లి శ్రీనివాసరావు, హైస్కూల్ ఫిజికల్ డైరక్టర్ డి.నాగరాజు, సగ్గుర్తి శ్రీనివాసరావు అభినందించారు.

పలుచోట్ల క్రైస్తవ సోదరుల ర్యాలీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో మట్టల ఆదివారం కార్యక్రమాల్లో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు ఆర్ సి ఎం చర్చి, జేమ్స్ పేట హోలీ బాప్టిస్ట్ చర్చి, సువార్త ప్రార్థనా



పెదపారుపూడిలో



పమిడిముక్కలలో

మందిరం, కవుతరం విశ్వాసం సంఘం, పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాదర్ మ్యాచ్‌న్, సబ్జా బర్నబాస్, దేవదాస్ పాల్గొన్నారు. **పెదపారుపూడి :** మండలంలోని యలమర్రు, వెంట్రప్రగడ, దోసపాడు, చిన్నపారుపూడి, ఈదుల మద్దాలి, పెదపారుపూడిలో రక్షణ సైన్యం దేవాలయంలో సంఘ కాపరి మేజర్ వాసి బెనర్జీ ఆధ్వర్యంలో ఆదివారం మట్టల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు. మేజర్ వాసి జయప్రద, వాసి నవ్య, సంఘ పెద్దలు దగాని జోసఫ్, మాజీ సంఘ పెద్ద నత్తా భూషణ్ కుమార్, సంఘస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** స్థానిక ఆర్‌సిఎం, సిబిసిఎంసి, ఎల్‌ఈఎఫ్‌సి, బిసిఎంసి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కోటగిరి లంకలోని ఆర్సిఎం చర్చ్ ఫాదర్ సురేష్, బందలాయ చెరువు గ్రామంలోని సి బి సి ఎం సి చర్చ్ ఫాదర్ సునీత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **పమిడిముక్కల :** మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారంనాడు మట్టల ఆదివారం కార్యక్రమాల్లో భాగంగా క్రైస్తవ సోదరులు ప్రదర్శనలు నిర్వహించారు. మేడూరు సిబిసిఎంసి పాస్టర్ రెవరెండ్ రాజారత్నం సందేశం ఇచ్చారు. మేడూరు, లంకపల్లి, తాడంకి, మంటాడ,

ముస్లిములకు ఆర్థిక సాయం : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

27వ డివిజన్ చెందిన మైనార్టీ సోదరులు మహమ్మద్ ఉస్మాన్, మొహమ్మద్‌బాబు లు ఈనెల నాలుగో తేదీన ఉమ్రా యాత్రకు వెళ్తున్న నేపథ్యంలో 27 డివిజన్ కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం సన్మానించి ,ఆర్థిక చేయూత అందించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కల ఉమ్రా యాత్ర



అభినందిస్తున్న కొల్లు రవీంద్ర

అలాంటి యాత్ర జీవితంలో ఒకసారైనా చేయాలని ప్రతి ముస్లిం మైనార్టీ సోదరుడు కోరుకుంటారన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సమతా కీర్తి, అన్నం అనంద్ దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్, సర్పంచ్ మోక రాజు, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాజా, సయ్యద్ తాజ్, అబ్దుల్ అజీమ్, స్థానిక డివిజన్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సమూల మార్పులు

పెదపారుపూడి ఎంపిపి గోగం సురేష్

ప్రజాశక్తి-పెదపారుపూడి



విద్యారంగంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాణ్యమైన విద్యాను అందించేందుకు నిరంతరం కృషిచేస్తున్నారని పెదపారుపూడి ఎంపిపి గోగం సురేష్ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో విద్యకు సిఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారన్నారు. పెదపారుపూడి మండలం జిల్లా పరిషత్, ఎంపీపీ పాఠశాలల అభ్యున్నతికి కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. కార్పొరేట్ స్కూల్స్ కన్నా ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు పథకం ద్వారా ఎంతో సుందరంగా రూపుదిద్దుకున్నాయని చెప్పారు. పిల్లల తల్లి దండ్రులకు భారం లేకుండా అమ్మ ఒడితో ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. పదోతరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని గోగం సురేష్ ఆకాంక్షించారు.

పిన్నమనేని లక్ష్మీనరసింహారావు 28వ వర్ధంతి

ప్రజాశక్తి - నందివాడ (గుడివాడ)

నందివాడ మండలం అనమనపూడి శివారు బాలయ్య చావిళ్ల వద్ద ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు కీర్తిశేషులు పిన్నమనేని లక్ష్మీనరసింహారావు 28వ వర్ధంతిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి ఆదివారం ఘనంగా నిర్వహించారు. నరసింహారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దలు మామిడి మురళారావు మాట్లాడుతూ నరసింహారావు 1952 నుండి 1995 వరకు నందివాడ మండలంలోని గ్రామాల నుండి ఇతర ప్రాంతాల నుండి అనేక మంది వచ్చి ఆయన వద్ద ఉచితంగా ప్రకృతి వైద్యం చేయించుకునేవారన్నారు. అప్పట్లో మాగంటి అంకినీడు, కావూరి సాంబశివరావు, పిన్నమనేని కోటేశ్వరావులు ఆయన ఆశీర్వాదం తీసుకుని ఎన్నికలలో ప్రచారానికి బయలుదేరే వారిని చెప్పారు. ఇప్పుడు వీరి ఐదవ కుమారుడు పిన్నమనేని పున్నయ్య చౌదరి బాలయ్య చావిళ్ల వద్ద వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. మూడవ కుమారుడు పిన్నమనేని వేణుగోపాలరావు మానవతా సంస్థ గుడివాడ శాఖ చైర్మన్గా సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు పిన్నమనేని హరి నారాయణ రావు, కొమ్మినేని గోపాలరావు, కొమ్మినేని బేబీ రావు, తిరుమల శెట్టి శివ బిక్షం, బట్టు తంబి, నాగమ్మ, సీతమ్మ, గ్రామస్తులు హాజరై పుష్పగుచ్ఛములను ఉంచి నివాళులర్పించారు.

మిషన్ వాత్సల్య పథకానికి 10లోపు దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించే మిషన్ వాత్సల్య పథకం ద్వారా లబ్ది పొందేందుకు అర్హులైన లబ్ధిదారులనుండి ధరఖాస్తులను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. మిషన్ వాత్సల్య పథకానికి లబ్ధిదారుల ఎంపికపై ఆదివారం మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, సిడిపిఓలతో కలెక్టర్ ఢిల్లీ రావు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాదరణకు గురైన బాలలకు విద్య, ఆరోగ్యం అభివద్ధి అవసరాలకు ఉపయోగపడే విధంగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు అనాధలు, అభాగ్యులు, తల్లిదండ్రులను కోల్పోయిన వారు, తల్లిదండ్రులకు దూరమైన వారు, తల్లి లేదా తండ్రిని కోల్పోయినవారు, విడాకులు పొందిన తల్లిదండ్రుల పిల్లలకు, ప్రాణాంతక వ్యాధితో బాధపడేవారికి, ప్రకతి వైపరిత్యాలకు గురైన బాలలు, బాలకార్మికులు, అక్రమ రవాణా, దాడులకు గురైన బాలలు, బాల్య వివాహ బాధితులు, హెచ్ఐవి బారిన పడిన చిన్నారులకు, వికలాంగులకు మిషన్ వాత్సల్య పథకం వర్తిస్తుందన్నారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు 4 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. పైన తెలిపిన కేటగిరికి చెందిన వారు సమీపంలోని గ్రామ, వార్డు, మహిళా కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా గుర్తించబడి బాలల వివరాలు కుటుంబ నేపథ్యాన్ని తెలియపరుస్తూ ధరఖాస్తులను పూర్తి చేసి తగిన దవ ప్రతాలను జత చేసి మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొనెలా చర్యలు తీసుకోవాలన్నారు. ధరఖాస్తు దారులు జనన ధవీకరణపత్రం, ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ఆధార్కార్డులు, తల్లి లేదా తండ్రి మరణ దవీకరణ పత్రం, సంరక్షకుని ఆధార్ కార్డు, కుల దవీకరణ పత్రంతోపాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , స్టడీ సర్టిఫికేట్, ఆదాయ దవీకరణ పత్రం, బ్యాంకు ఎకౌంట్ పత్రాలను జత చేసి ఏప్రిల్ 10వ తేదీ లోపు ధరఖాస్తులను సమర్పించేలా మున్సిపల్ కమీషనర్ లేదా తహాశీల్దార్, యంపిడివో, యంఇవో, సిడిపివో, సంబంధిత ఐసిడిఎస్ సూపర్వైజర్తో ఏర్పాటు చేసిన కమిటీలలో ధరఖాస్తులను క్షణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన అభర్థులను ఎంపిక చేసి మిషన్ వాత్సల్య పథకాన్ని వర్తింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో ఐసిఎస్ డి జి ఉమాదేవి, సిడిపిఓలు జి మంగమ్మ, ఎం నాగమణి, జ్యోత్స్న, లలిత, పుష్పవతి, భాగ్యరేఖ, లక్ష్మి, భార్గవి, సత్యవతి పాల్గొన్నారు.





పి.టి.ఉషకు ఘన సత్కారం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, పి.టి.ఉషకు ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో ఘన సత్కారం జరిగింది. ఈసందర్భంగా ఎపి ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులతో పాటు, పలువురు క్రీడాకారులు, క్రీడా సంఘాల అధినేతలు పి.టి.ఉషకు ఘన సత్కారం నిర్వహించారు. ఈసందర్భంగా పి.టి.ఉష మాట్లాడుతూ విజయవాడ నగరంలో అహింసా రన్ ప్రారంభించేందకు వచ్చినట్లు తెలిపారు. అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంతో ఘన సత్కారం చేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని పలువురు క్రీడాకారులు, క్రీడా సంఘాల అధినేతలను కలుసకున్నట్లు తెలిపారు. ఎపి ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె.పి.రావు మాట్లాడుతూ కోవిడ్ తరువాత జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న పలువురు క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందడం లేదని వాటిపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు అందే విధంగా చేస్తే భవిష్యత్తులో మరింత మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులతో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.




ఉచిత కూచిపూడి నాట్య శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ: గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో ఆదివారం ఉచిత కూచిపూడి నృత్య శిక్షణా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ త్రిప్పరమల్లి జమల పూర్ణమ్మ నటరాజ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిహెచ్‌యస్‌వికె శర్మ మాట్లాడుతూ నృత్య శిక్షణను ప్రతీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి ఉచితంగా కూచిపూడి నత్యం నేర్పబడుతుందన్నారు. సరస్వతి సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సునీత భగవద్గీత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.రమాదేవి, సిబ్బంది కె.రాంబాబు , రికార్డ్ అసిస్టెంట్, జే.శంకర్, గోపాలరావు, ఫణి బాబు, దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

'బార్' సభ్యులకు సత్కారం

విజయవాడ: ఇటీవల జరిగిన బెజవాడ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ట్రెజరర్‌గా గెలుపొందిన బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్, బత్తుల నాగయ్య, బత్తుల ధనరాజు, పట్టెబోయిన శివరామకృష్ణలను ఆటోనగర్ వెంకటేశ్వర టింబర్ ట్రేడర్స్‌లో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐల చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నేడు స్పందన

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించవచ్చునని కలెక్టర్ తెలిపారు. అలాగే నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

4న మాంసం విక్రయాలు బంద్

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 4న మహావీర్ జయంతి సందర్భంగా నగరంలోని అన్ని చికెన్, మటన్ షాపులు, చేపల మార్కెట్లు అన్నింటికి సెలవు ప్రకటించినట్లు నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (విఎఎస్) డాక్టర్ ఎ రవిచంద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నగర కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల మాంసం విక్రయాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో ఉన్న కబేళాకు కూడా సెలవు ప్రకటించామన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకుండా షాపులు తీసి వ్యాపారం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఢిల్లీకి నేతల పయనం

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 5న జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి ఎన్‌టిఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలురైతుల సంఘం, సిఐటియు నాయకులు ఆదివారం బయల్దేరి వెళ్లారు. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, మండలాలు, గ్రామాల నుంచి వందలాది మంది బయలుదేరి వెళ్లారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేతలు కోట కళ్యాణ్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఎ వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సైదులు, ఇతర నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళ్లారు.





అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-వన్‌టౌన్

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని చుండూరు వెంకటరెడ్డి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎ.శరాబందిరావు అన్నారు. ఆదివారం ఊర్మిళానగర్ సంస్కృతి ఫంక్షన్ హాల్ దగ్గర మీనాక్షి డోర్స్ ప్రారంభం సందర్భంగా యజమాని ఎన్.వి.ఎస్.కష్ణారావు పేదలకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేబినెట్ నాయకులు ఎమ్ఎస్ ఇమామ్ బాషా, క్లబ్ జాయింట్ సెక్రటరీ పి.వి.హనుమంతరావు, టి.వెంకటనారాయణ, జి.నాగరాజు, జి.శ్రీనివాసరావు, పింగళి వెంకటరమణ, సి.రూపనాథ్, వాంబేకాలనీ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

3,500 మందికి అన్నదానం

ప్రజాశక్తి-విజయవాడ

15 డివిజన్ రామలింగేశ్వరలో (విఎంఆర్ రోడ్డు) శ్రీరామ భక్త బందం ఆధ్వర్యంలో 3500 మందికి అన్నదాన కార్యక్రమం ఆదివారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ పాల్గొని ప్రజలకు భోజనం స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలోమాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు, శ్రీరామ భక్త బందం పవన్ కుమార్, రమేష్, రత్నం, సురేష్, విజయ్, శివ, రాము, ఉమా, బాలకష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టులపై ఆరోపణలు తగదు

50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రజల మధ్య ఉంటూ, అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టులపై ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని 50వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు హితవు పలికారు. ఈ నెల ఒకటో తేదీ కెల్‌రావు నగర్ 46, 47, 50 డివిజన్లలోని స్వయం సహాయక సంఘాలకు వైయస్ఆర్ ఆసరా పథకం కింద మూడో విడత చెక్కుల పంపిణీ సభలో ఎమ్మెల్యే కొత్తపేటలోని శ్రామిక భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యబాబు మాట్లాడారు. ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం వైసిపి ఎన్నికల ప్రచారంగా మార్చారని విమర్శించారు. డ్వాక్రా గ్రూఫ్ మహిళలకు టోకరా పెట్టి రోజురోజుకీ వారి మీద భారాలు వేసి, వారికి ఎక్కడా లేని సహాయం చేస్తున్నట్లు వెలంపల్లి చెప్పుకుంటూ, తమ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండంటూ ప్రతిపక్షాలపై దుమ్మెత్తి పోస్తున్నారని మండిపడ్డారు. సభలో ప్రజాప్రతినిధిగా హాజరైన తాను ప్రజా సమస్యలపై మాట్లాడుతుంటే ఇది రాజకీయ వేదిక కాదంటూ మాట్లాడనీయకుండా అడ్డుకోవటం బాధాకరమన్నారు. వైసిపి ప్రభుత్వం బిజెపికి అమ్ముడుపోయింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తుంటే వైసిపి ప్రభుత్వం మాట్లాడకపోవడం విచారకరమన్నారు. చెత్త పన్ను, ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు పెంపు, నీటి మీటర్లు ఏర్పాటుతో రాష్ట్ర ప్రజలపై భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీల భారాలు పెంచినప్పుడు చలో హైదరాబాద్ బషీర్‌బాగ్ ఉద్యమం నిర్వహించింది సిపిఎం, కమ్యూనిస్టులని తెలుసుకోవాలన్నారు. ఆ విషయం మరిచిపోయి పూటకో పార్టీ మార్చే వారు కమ్యూనిస్టుల మీద నిందలు వేయడం మానుకోవాలన్నారు. ఈ సమావేవంలో సిపిఎం నాయకులు గాదె ఆదిలక్ష్మి, ఇ.వి.నారాయణ. కె.సూరిబాబు, రాజు పాల్గొన్నారు.